




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

గురువారం 5, జూన్, 2025




## జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో

# జెఎస్ జెపి కార్యక్రమం

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెజెంటేషన్‌కు ప్రత్యేకమైన ప్రశంసలు
- కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ను ప్రశంసించిన గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అధికారులు, కేంద్ర మంత్రులు
- మండల స్థాయి అధికారులకు ఫీల్డ్ సిబ్బందికి అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్

వివరాలు 2 లో..

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య(మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని భావితరాల ప్రజలకు ఉపయోగపడే విధంగా ఇంకుడు గుంతల నిర్మాణ ఏర్పాటులో జిల్లా కలెక్టర్ కు కేంద్ర ప్రభుత్వ అధికారులు నుండి , వివిధ కేంద్రం మంత్రుల నుండి ప్రశంసలు అందుకున్నారు. భారత ప్రభుత్వం జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జల సంచాయి జన భాగిదారి (జెఎస్ జెపి) కార్యక్రమంలో విజేత జిల్లాల సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెజెంటేషన్‌కు ప్రత్యేకమైన ప్రశంసలు లభించాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాదించిన (హోల్ ఆఫ్ గవర్నమెంట్ హోల్ ఆఫ్ సొసైటీ) భావనను అత్యంత ప్రభావవంతంగా ఆచరణలోకి తీసుకువచ్చిన జిల్లాగా గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూజిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్లు, జూనియర్ కళాశాలలు, రైతు వేదికలు, పోలీస్ స్టేషన్లు, పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, వాటర్ ట్యాంక్ ప్రాంతాలు, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ ప్రకృతి వనాలు, రోడ్ల ఇరువైపులా, వివిధ ప్రదేశాలలో మొత్తం 29,103 ఇంకుడు గుంతలు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇంకా 2,581 ఇంకుడు గుంతలు నిర్మాణం ప్రగతిలో ఉన్నాయన్నారు.



# అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి



- రాజకీయాలకతీతంగా నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు
- ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాల పంపిణీ, అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

వివరాలు 2 లో..



## కళాకారులు ఉద్యమకారుల త్యాగాలతోనే

# తెలంగాణ ఆవిర్భావం

- ముగిసిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బి2025.
- పాల్వంచ కళాపరిషత్ చే తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మానం.
- దాశరథి, సినారె ల సినీ గీతాలతో అలరించిన సంగీత విభావరి.
- ఉర్రూతలూగించిన ధూమ్ ధామ్ కళాకారుల ఆటపాట.



పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) - తెలంగాణలోని కళాకారులు ఉద్యమకారులు సాగించిన పోరాటం త్యాగాల వల్లనే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం సాధ్యమైందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఈనెల 2, 3 తేదీలలో పాల్వంచలోని కిన్నెరసాని రోడ్డులో జరిగిన ఆవిర్భావ ఉత్సవాలను కళాకారులు, ఉద్యమకారులు,ప్రజల సమక్షంలో రాష్ట్ర అవతరణఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాల్గొన్న కళాపరిషత్ ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మొదటి రోజు కార్యక్రమాన్ని కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో వేడుకలు ప్రారంభించారు. పాల్వంచ కళాపరిషత్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ దిక్కసారి సుధాకర్ రావు, అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి వేముల కొండలరావు ఆధ్వర్యంలో నాటి తెలంగాణ ఉద్యమకారులకు ఘనంగా సన్మానం చేశారు.

2లో





# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- ప్రభుత్వ విద్యా సంస్థలో చదువే పిల్లలకు మనస్సు పెట్టి ప్రేమ పంచాలి
- మంచి ఆరోగ్యం ఉంటేనే విద్యార్థులు చదువు మీద శ్రద్ధ చూపెడుతారు
- ప్రభుత్వ సంక్షేమ, విద్యాశాఖలో పనిచేస్తున్న వంట సిబ్బందికి నైపుణ్య పెరుగుదల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



7లో

# కళాకారులు ఉద్యమకారుల త్యాగాలతోనే తెలంగాణ ఆవిర్భావం





మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా తెలంగాణ ప్రముఖ కవులైన " దాసరిది, సి సినారె పాట, ఘంటసాల, ఎస్పీ బాలు నోట" అనే శీర్షికతో భలే మంచి రోజు, ఎన్నెన్నో జన్మల బంధం, ఖుషి ఖుషీగా నవ్వుతూ, ఈనాడు కట్టుకున్న బొమ్మరిల్లు లాంటి ఎన్నో మధుర గీతాలను ఈటీవీ కళాకారుడు రఘుల్ బాబు, మాటీవీ గాయని జ్యోతి శ్రీనివాస్ స్వప్న, చైతన్య, సీనియర్ కళాకారుడు రాందాస్ వీరబాబు, రవికుమార్ తదితరులు శ్రావ్యంగా ఆలపించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగానే తెలంగాణ ధూంధాం కళాకారుడు భాష బృందం తెలంగాణ ఉద్యమ గీతాలతో నిత్య ప్రదర్శన చేసి ఆకట్టుకున్నారు. రెండు రోజులపాటు తెలంగాణ ఉద్యమకారులను మంజూరు రషీద్ ఆధ్వర్యంలో కళాపరిషత్ తరపున ఘనంగా సన్మానించారు. రెండు రోజులపాటు జరిగిన ఈ వేడుకలలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, సుగుణ గార్డెన్స్ అధినేత కొత్త కృష్ణారావు ప్రముఖ రంగస్థలం కళాకారుడు పాకాల పాటి రోశయ్య చౌదరి , ప్రముఖ వైద్యులు డాక్టర్ ముక్కంటి శ్వరరావు, తదితరులు ప్రసంగించగా కార్యక్రమాన్ని నరసింహా కుమార్ కళాకారులు కళాకారులు మధురంగా ఆలపించి ఆకట్టుకున్నారు. రెండవ రోజు జరిగిన వేడుకలలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగ సీతారాములు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

# జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జెఎస్ జెపి కార్యక్రమం





మొదటి పేజీ తరువాయి

ఎంజీఎన్ఆర్ఇజి ఎస్ ద్వారా అర్హులైన రైతులకు ఫాం పాండ్స్ (నీటి కుంటలు) మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటివరకు 1,100 మాస్ మార్కౌట్ చేసి, ఇందులో 399 కుంటలు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. రైతులు కూడా తమ స్వంత ఖర్చుతో ఫాం పాండ్స్ తవ్వి మద్దతు తెలియజేశారని, సింగరేణి యాజమాన్యం వారు, ఐటీసీ అధికారులు కూడా కొన్ని వాటర్ రీచార్జ్ ష్ట్రక్చర్లు వారి నిధులతో పూర్తి చేశారన్నారు. అన్ని ప్రభుత్వ భవనాల వద్ద కనీసం 1×1×1 మీటర్ల ఇంకుడు గుంతలు క్రొత్తవి ఏర్పాటుచేయాలని ఆదేశించామన్నారు. వర్షాకాలంలో నీటి నిల్వలు లేకుండా ముందుగానే తగిన చర్యలు తీసుకోవాలన్న సంకల్పంతో అధికారులు స్వయంగా శ్రమదానం చేసి ఇంకుడు గుంతలు నిర్మించారని, ఈ కృషిని చూసిన ప్రజలు ప్రేరణ పొందుతూ, తమ స్థాయిలో భాగస్వామ్యం చేశారని, ఫలితంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొత్తం ఇంకుడు గుంతలతో నిండి కనిపిస్తుందన్నారు. ఇది ప్రభుత్వ యంత్రాంగం, సమాజం కలిసినపుడు సాధ్యమయ్యే విజయానికి ఓ ప్రతీకగా నిలిచిందని, అలస్యంగా ప్రారంభించిన 29,103 ఇంకుడు గుంతలు నిర్మించి, కేటగిరీ 3లో నిలిచిన జిల్లాకు కేంద్రం నుంచి



సిఎస్ఆర్ మద్దతు అందించబడుతుందని హామీ ఇవ్వబడిందన్నారు. భారత ప్రభుత్వ అధికారులు, కేంద్ర మంత్రుల ప్రశంసలు ఈ విజయానికి శ్రమించిన మండల స్థాయి అధికారులు, వారి ఫీల్డ్ సిబ్బందికే చెందుతాయన్నారు. ఇంకుడు గుంతల ప్రచారాన్ని అర్థంతో స్వీకరించి, అంకితభావంతో అమలు చేసిన వారందరికీ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు,

# టీబీజీకేఎస్ ధర్నాలో పాల్గొన్న ఇల్లందు నేతలు



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)** – సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తూ కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ఎదుటతలపెట్టిన దీక్షలో ఇల్లందు ఏరియా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సుదర్శనం రంగనాథ్, ఇల్లందుఏరియా వైస్ప్రెసిడెంట్ మహమ్మద్ జాఫర్ హుస్సేన్ నాయకులు ఎంటెక్ మహేందర్ లు పాల్గొన్నారు. యూనియన్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన నిరసన దీక్ష కార్యక్రమానికి భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్, కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్మన్ కాపు సీతామహాలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ నాడు తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పాలనలో సింగరేణి కార్మికులు సింగరేణి కార్మిక కుటుంబాలు సుభిక్షంగా ఉన్నాయని, సింగరేణి కార్మికుల క్షేమం కోసం ఆనాటి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అనేక పథకాలు తీసుకొచ్చిందని అందులోనే ముఖ్యంగా చెప్పుకోదగినవి వారసత్వ ఉద్యోగాలని, నేడు వారసత్వ ఉద్యోగాల ఎంపికలో అనేక అవకతవకలు జరుగుతున్న ప్రభుత్వం చూసి చూడనట్టుగా మొద్దు నిద్ర పోతుందని ఎద్దేవా చేశారు. ఆనాటి భారత రాష్ట్ర సమితి పాలనలో సింగరేణి కార్మిక కుటుంబాలు సంక్షేమంగా



ఉంటే నేడు ఈ మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సంక్షోభంలో ఉన్నాయని యద్దేవా చేశారు. మెడికల్ బోర్డు వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సూపర్ స్పెషాలిటీ సౌకర్యాలు ఉన్న సింగరేణి హాస్పిటల్ ను నిర్మించాలని రిఫరల్ పద్ధతిని సరళీకృతం చేయాలని అదేవిధంగా సిపిఆర్ఎంఎస్ కార్డు ఉన్న విశ్రాంత ఉద్యోగులకు తమకు నచ్చిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో వైద్యం పొందే విధంగా అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా అన్ని రకాల జబ్బులకు నిపుణులైన వైద్యను నియమించాలని మందుల కొరతను నివారించాలని సింగరేణి హాస్పిటల్ లో లభించని మందులను ప్రైవేట్ మెడికల్ స్టోర్ లో నుండి తెప్పించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించేదాకా నిరసన దీక్ష కార్యక్రమాలు చేపట్టి మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



## అర్హులందరికీ దశల వారీగా

# ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

ఖమ్మం, సూర్య బ్యూరో జూన్ –4 : అర్హులైన నిరుపేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం మంత్రివర్యులు టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంత లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారుల ముఖాలలో ఆనందం చూస్తుంటే తాను భావోద్వేగానికి లోనయ్యానని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన అద్భుతంగా ఉంటుందని అన్నారు. గత పాలకులు ఎమ్మెల్యే నివాసాలు, ప్రభుత్వ భవనాల మీద పెట్టిన శ్రద్ధ పేద ప్రజల ఇండ్లపై పెట్ట లేదని, పేద ప్రజల సొంతింటి కలను విస్మరించిందని అన్నారు. 22 వేల 500 కోట్ల రూపాయలను పేద ప్రజల సొంతింటి కల కోసం ప్రజా ప్రభుత్వం ఈ సంవత్సరం కేటాయించిందని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం అజెండాగా పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు, చెంచులకు పూర్తి స్థాయిలో మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం పెట్టె ప్రతి రూపాయి పేదలకు ఉపయోగపడాలని తాము ప్రయత్నిస్తున్నా మని అన్నారు. 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకులు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయ లకే గ్యాస్ సిలిండర్, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, గురుకులాల్లో డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంపు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచామని అన్నారు. ప్రస్తుతం ప్రజలకు అందించే ఇండ్లు మొదటి విడత మాత్రమేనని, ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉంటుందని, ఏదులాపురం మున్సిపాలిటీ లో ప్రస్తుతం 520 మందికి ఇల్లులు మంజూరు చేసినట్లు, ఇంకా అర్హులున్నారని, వారికి కూడా ఇస్తామని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని, నాణ్యమైన ఇల్ల నిర్మాణంపై జిల్లా స్థాయి అధికారి నుంచి పంచాయతీ కార్యదర్శి వరకు అవసరమైన శిక్షణ అందించామని, పైలెట్ ప్రాజెక్టు క్రింద ముందస్తుగా ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఇప్పటి వరకు 50 ఇండ్లు పూర్తి చేశామని, 500 ఇండ్లు వివిధ దశలలో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం పురోగతి ఆధారంగా లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ద్వారా విడుదల చేస్తున్నదని అన్నారు. ఖమ్మం జిల్లాలో మొదటి విడతలో 17 వేల పైగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రజాధనం భారీగా ప్రభుత్వం వినియోగిస్తున్న నేపథ్యంలో పూర్తి స్థాయిలో సద్వినియోగం జరిగేలా చూస్తున్నామని, అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇండ్లు మంజూరు చేయడం లేదని అన్నారు. పేదలకు ఇండ్లు మంజూరు చేస్తే వారి జీవితంలో మంచి మార్పు వస్తుందని, అటువంటి అవకాశం మంత్రి వర్యులు తనకు కల్పించడం అదృష్టంగా భావిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులు మాట్లాడుతూ, గత 10 సంవత్సరాల కాలంగా సొంతింటి కోసం అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ తమకు మంజూరు కాలేదని, ప్రజా ప్రభుత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహాయంతో తమకు ఇండ్లు మంజూరు కావడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ నరసింహారావు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రావు, ఖమ్మం రూరల్ తహసిల్దార్ రాంప్రసాద్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 5, జూన్, 2025

## 15వ వార్డు అంగన్వాడి కేంద్రంలో బాలికలకు మిల్లెట్ చెక్కి పంపిణీ



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) -** మున్సిపాలిటీ పరిధిలోని 15 అవార్డు వెంగళరావు కాలనీ అంగనవాడి సెంటర్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ అమృత మిల్లెట్ చిక్కి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వరకు బాలికలకు మిల్లెట్ చిట్టి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సిడిపిఓ అరుణ, సూపర్వైజర్ రోహిణి, అంగన్వాడీ టీచర్ అక్కిరాజు శారద, ఆయా రజిత వీటితోపాటు పిల్లలు వారి తల్లులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-** ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా బుధవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్లు ఎండి. ముజాహిద్, రంగ ప్రసాద్, పొలిటికల్ పార్టీ నోముల రమేష్ బిజెపి, లక్ష్మణ అగర్వాల్ కాంగ్రెస్ పార్టీ, హమ్ ఆప్ ది పార్టీ రాంబాబు, ఎన్నికల సిబ్బంది నవీన్, అశోక్ పాల్గొన్నారు.

## భూభారతిచట్టాన్ని రైతులుసద్వినియోగం చేసుకోండి

### ఎమ్మెల్యే కోరం కనకయ్య





**టేకులపల్లి, (సూర్య మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య సూచించారు. బుధవారం మండలంలోని,బేతంపూడి గ్రామ పంచాయతీ లోమండల తాసిల్దార్ లంకపల్లి వీరభద్రం అధ్యక్షతన ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ,అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రవేశపెట్టిన, భూ భారతి చట్టం ద్వారా రాష్ట్ర ప్రజలు తరచుగా ఎదుర్కొనే ,భూ వివాద సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపుతుందని అన్నారు.భూ రిజిస్ట్రేషన్లు, మ్యూటేషన్లు,అప్పీల్ వ్యవస్థ,ఆర్వో ఆర్ సవరణ వంటి వాటి కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మండల ప్రజలు ఈ భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెవెన్యూ అధికారులు ఉదయం 9 గంటల నుండి ,సాయంత్రం నాలుగు గంటల వరకు రైతుల నుండి వివిధ రకాలకు చెందిన భూములు దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు,కాంగ్రెస్ పార్టీనాయకులు, ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు అందజేసిన వెంటనే భూ సమస్యలు పరిష్కారం చేస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. ఈనెల 20 వరకు నిర్వహించు రెవిన్యూ సదస్సు లలో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండలం బంగారు చిలక గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతిలో భూ సమస్యలపై రైతులు ఇచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సులో భూ రికార్డులలో పేర్లు తప్పులు, భూమి విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి భూ భారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతారన్నారు. అలాగే నిర్దేశిత గడువు లోపు భూములు పరిష్కరిస్తారన్నారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తహసీల్దార్‌ను అదేశాంచారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్డీవో మధు, లక్ష్మీదేవిపల్లి తాసిల్దార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి విత్తనాలు ఎరువులు సబ్సిడీలకే అందజేయాలి

### అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకె ఎస్)డిమాండ్



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** రైతాంగానికి విత్తనాలు ఎరువులు పురుగు మందులు సబ్సిడీలకే అందజేయాలని, అరకోర మద్దతు దరల పెంపుతో మోడీ ప్రభుత్వం చేతులు దులుపుకుందని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకెఎస్) జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న, ఈసం శంకర్ డిమాండ్ చేశారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దారుకు అందజేశారు. ఆ సంఘం నాయకులు పూణెం లక్ష్మయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మరోసారి మోడీ ప్రభుత్వం దేశ రైతాంగానే మద్దతు ధరల నిర్ణయంతో నష్టం చేసిందని అన్నారు. 2025-26 ఖరీఫ్ పంట కాలానికి సంబంధించి 2025 మే 28న ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఢిల్లీలో సమావేశమైన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ 14 రకాల పంటలకు ధరల నిర్ణయిస్తూ కనీసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాల సిఫారసుల సైతం పక్కన పెట్టి తన కార్పొరేట్ అనుకూల రైతు వ్యతిరేక వైఖరితో ఎంఎస్‌పి నిర్ణయించిందని ఆరోపించారు. ఎంఎస్‌పి నిర్ణయంలో స్వామినాథ్ కమిషన్ సిఫారసుల ప్రకారం పంటల కోసం రైతులు పెట్టే అన్ని ఖర్చులను లెక్కగట్టి అదనంగా 50 శాతం అదనంగా కల్పి పంట ధరలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. కనీసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రకారం రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సబ్సిడీలకే అందజేయాలని కోరారు.నకిలీ విత్తనాలు నకిలీ పురుగు మందులు నకిలీ ఎరువులు మండల రైతాంగానికి రావడానికి ఆస్కారం లేకుండా మండల అధికారులదే బాధ్యత ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ (మాస్ లైన్) ప్రజాపంథా జిల్లా నాయకులు మాచర్ల సత్యం,అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల నాయకులు ఈసం సింగన్న, ఈసం కృష్ణ,కల్తీ రామన్న, ధనసరి సమ్మన్న,దుర్గం లక్ష్మీనారాయణ, పునెం లింగయ్య,జబ్బ సారయ్య, కల్తి పాపన్న, తెల్లం రాజు,కోడూరి జగన్, పూనెం మంగయ్య,దారావత్ మోహన్, ధారావత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ డిపార్ట్మెంట్ ఐఎన్‌టియూసి ఫిట్ సెక్రటరీగా మల్లికార్జున్ రావు నియామకం





### నియామక పత్రాలు అందజేసిన వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) -** కొత్తగూడెం ఏరియాలోని సివిల్ డిపార్ట్మెంట్‌లో ఐఎన్‌టియూసి ఫిట్ కార్యదర్శిగా జి.మల్లికార్జున్ రావు ను నియమించినట్లు ఐఎన్ టియూసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ తెలిపారు. అదేవిధంగా రుద్రంపూర్ ఇంచార్జ్ ఎన్.విజయకుమార్, రామవరం ఇన్చార్జిగా భాను కమల్‌ను నిమించినట్లు తెలిపారు.ఈ మేరకు బుధవారం నియామక పత్రాలను అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం ఈ నియామకాలు జరిగినట్లు తెలిపారు. సివిల్ ఫిట్ కార్యదర్శిగా నియమితులైన మల్లికార్జున్ రావు, రుద్రంపూర్, రామవరం ఇన్చార్జీలను అలాగే అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీని సివిల్ డీజీఎం రామకృష్ణ కు పరిచయం చేసారు. సివిల్ డిపార్ట్మెంట్లోని ఉద్యోగులకు కావలసిన సహాయ సహకారాలు అందించాలని, అలాగే ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తామని తెలియజేశారు.అనంతరం సివిల్ ఫిట్ కార్యదర్శి, రామవరం రుద్రంపూర్ ఇన్చార్జులు,అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి మాట్లాడుతూ ఐఎన్టీయూసీ అధినాయక త్వానికి, వైస్ ప్రెసిడెంట్ రజాక్‌కు ఐఎన్టియుసి నాయకులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో బుటిక డిప్యూటీహెజనరల్ సెక్రెటరీ రాజేశ్వరరావు,చీఫ్ ఆర్గనైజ్ సెక్రటరీ ఎస్కే గౌస్, ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, గోపికుమార్ స్వామి,ఎండి సత్తార్‌పాష, ఈమోహన్‌రెడ్డి, కె.నటరాజ్, శనగరపు కుమార్, సి.హెచ్.సంఘరావు, సెంట్రల్, బ్రాంచ్ కార్యదర్శులు సకినాల సమ్మయ్య, పోచం శ్రీనివాస్, ఎం కొమురయ్య, సీతారామరాజు, రవి నాయక్, విజయ్, ఐఎన్టియుసి నాయకులు లెనిన్ బాబు, రంగినేని వెంకటేశ్వర్లు, అమర్ లాల్, శ్రీపాల్ రెడ్డి, సదానందం, దశరథం,ఇల్లందుల శ్రీనివాస్,టి.వెంకటేశ్వర్లు, కొమురయ్య, పరంజ్యోతి, సొప్పరి శివ, ఏడుకొండలు, శివరాం, నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## జయరాజు స్ఫూర్తి భావి తరాలకు ఆదర్శం

### జయరాజును సన్మానించిన కలెక్టర్



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) -** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి జయరాజు అందించిన స్ఫూర్తి, ప్రకృతి పర్యావరణ పరిరక్షణకు, సుందర సమాజ నిర్మాణానికి చేస్తున్న కృషి భావి తరాల వారికి ఆదర్శంగా ఉంటుందని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, హైదరాబాదులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ స్ఫూర్తిదాతగా కోటి రూపాయల నగదు బహుమతి అందుకున్న జయరాజును మంగళవారం రాత్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యేకంగా ఆహ్వానించి, తన ఛాంబర్లో ఘనంగా శాలువాతో సత్కరించి, మొక్కను బహుకరించారు. సన్మాన గ్రహీత జయరాజు మాట్లాడుతూ దేశం గర్వించే స్థాయిలో ఇంకుడు గుంతల నిర్మాణంలోనూ , రైతులకు మునగ సాగు ఎడల అవగాహన కల్పించడంలోనూ, జిల్లాను ముందు వరుసలో నిలపడం, జిల్లా ప్రజల అదృష్టం అన్నారు. అనంతరం జయరాజు, ప్రకృతి ఆశ్రమం కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి ఆశ్రమం సభ్యులు రాజేంద్రప్రసాద్, సైదులు, నాగ సీతారాములు, సుగుణ రావు, వెంకట ముత్యం, సురేష్, వరలక్ష్మి, శోభారాణి, సాగర్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్యాన్ని అందించాలి





## సింగరేణి అధికారులు అలసత్వం విడాలి
## మాజీ ఎమ్మెల్యే రేగా, మాజీ మంత్రి వనమా

**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) -** కార్మికులకు మెరుగైన వైద్యాన్ని అందించడంలో అలసత్వం విడాలని మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సింగరేణి యాజమాన్యాన్ని హెచ్చరించారు. బుధవారం కొత్తగూడెంలోని సింగరేణి ఆఫీస్ ఎదుట టిబిజికెఎస్ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగులకు మెరుగైన వైద్యం కోసం చేపట్టిన నిరసన దీక్షకు వారు హాజరై ప్రసంగించారు. కార్మికుల రక్తంతో సింగరేణి సంస్థ లాభాల బాటలో నడుస్తున్నప్పటికీ వారికి మెరుగైన వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించడానికి వారు తీవ్రంగా తప్పుపట్టారు. సింగరేణి కార్మికులు పుడమి తల్లి గర్భంలోకి వెళ్లి అసమాన ధైర్యసాహసాలతో ఉగ్గు ఉత్పత్తి చేస్తున్నారని వారు కొనియాడారు. టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ అడగకముందే అనేక హక్కులు సౌకర్యాలు కల్పించారని వారు గుర్తు చేశారు. వేల కోట్ల రూపాయల లాభాలతో నడుస్తున్న సంస్థలో బీపీ, షుగర్ మందుల గోలీలు లేకపోవడం బాధాకరమని అన్నారు. టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి మాట్లాడుతూ సింగరేణిలో ప్రస్తుతం అమలులో ఉన్న మెడికల్ రిఫరల్ విధానాన్ని సమీక్షించాలని డిమాండ్ చేశారు కార్పొరేట్ ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యే విధంగా హెల్త్ కార్డు ఇవ్వాలని, సూపర్ స్పెషలిస్ట్ వైద్యుల నియామకం చేపట్టాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన సింగరేణి ఉద్యోగులతో పారామెడికల్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు.సింగరేణిలో వైద్య సహాయం మెరుగుపరచడానికి 9 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సింగరేణి డైరెక్టర్ పా కె వెంకటేశ్వర్లును ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన దీక్షలో మాజీ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ చైర్ పర్సన్ సీతామహాలక్ష్మి, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కే సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, అధికార ప్రతినిధి పార్లపల్లి రవి, కొత్తగూడెం కొత్తగూడెం కార్పొరేట్ ఇల్లందు, మణుగూరు, భూపాలపల్లి, రామగుండం, డివిజన్ 123 శ్రీరాంపూర్ బెల్లంపల్లి డివిజన్ ఉపాధ్యక్షులు గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాస్, జాఫర్, హుస్సేన్, నాగలి, వెంకటేశ్వర్లు, బడితల సమ్మయ్య, నాకెళ్లి నాగేల్లి సాంబయ్య, బలి శ్రీనివాస్, వద్దేపల్లి శంకర్, లక్ష్మణ్, మల్రాజు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి

## వీసంశెట్టి పూర్ణచంద్రరావు




**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) -** పాల్వంచ మండలం రంగాపురం సిపిఐ గ్రామ శాఖ మహాసభ మాలత్ హరి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ మహాసభ కి ముఖ్య అతిథిగా సిపిఐ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు పాల్గొని మాట్లాడుతూరంగాపురం రాబోయే పంచాయతీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. పంచాయతీలో పేరుకుపోయిన సమస్యలన్నీ గుర్తించి ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాలని శాఖ సభ్యులందరూ పట్టదలతో పని చేయాలని, పార్టీ మరింత బలపడేలా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అనంతరం నూతన సిపిఐ శాఖ కార్యదర్శిగా మాలోత్ హరి, సిపిఐ సహాయ కార్యదర్శిగా బానోత్ హాతిరాం, మరో 9 మంది నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు నిమ్మ ల రాంబాబు, మాజీ సర్పంచ్ మాలత్ హరి. బానోత్ హతీరామ్. మాలోత్ చంద్రు గోపి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేస్తే పీడీ యాక్ట్




## స్టాక్ వివరాలు నమోదు చేయాలి
## డీలర్లు నిజాయితీగా వ్యాపారం చేసుకోవాలి
## నకిలీ విత్తనాలను అరికట్టడంలో భాగస్వాములవండి
## విత్తన డీలర్ లతో సమావేశమైన డిఎస్పి అబ్దుల్ రహమాన్

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** నకిలీ విత్తనాలు అమ్మితే వారిపై పిడి యాక్ట్ కేసు నమోదు చేస్తామని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్ హెచ్చరించారు. మండలంలోని విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల దుకాణాల యజమానులతో డిఎస్పి స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో బుధవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణ రాష్ట్రంలోకి నకిలీ పత్తి మిరప విత్తనాలు వస్తున్నాయని, నకిలీ విత్తనాలను అరికట్టేందుకు పోలీస్, వ్యవసాయ, రెవిన్యూ ఇతర శాఖలు ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నాయని పేర్కొన్నారు. మండలంలోని డీలర్లు నకిలీ విత్తన అమ్మకాలను ప్రోత్సహించవద్దన్నారు. సరిహద్దు రాష్ట్రమైన ఆంధ్ర ప్రదేశ్ నుంచి నకిలి విత్తనాలు మన రాష్ట్రంలోకి కొందరు అక్రమంగా సరఫరా చేస్తున్నారని, అలాంటి చర్యలను ప్రోత్సహించినా...అమ్మినా కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. ప్రతిరోజు దుకాణాలలో విత్తనాలకు, ఎరువులకు సంబంధించిన స్టాక్ ను రిజిస్టర్ రికార్డులలో నమోదు చేయాలని,విత్తన పాకెట్ల ను ఎమ్మార్పీ ధరలకు మించి విక్రయించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నకిలీ విత్తనాలను అమ్మే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు ఇవ్వాలని తెలిపారు. నకిలీ పత్తి,మిరప విత్తనాలను అరికట్టేందుకు పోలీస్, టాస్క్ ఫోర్స్ అధికారులకు వ్యాపారస్తులు సహకరించి నకిలీ విత్తనాలు అరికట్టడంలో భాగస్వాములు కావాలన్నారు. మండలంలోని పత్తి, మిరప, ఎరువుల దుకాణాల వ్యాపారస్తులు నిజాయితీతో వ్యాపారాలు నిర్వహించాలని డిఎస్పి అబ్దుల్ రహమాన్ కోరారు.ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి,ఎస్సై బాదావత్ రవి, డీలర్స్ అసోసియేషన్ జిల్లా మాజీ అధ్యక్షులు లేళ్ల వెంకటరెడ్డి,మండల డీలర్స్ సంఘం అధ్యక్షులు మంగమూడి నాగేశ్వరరావు,సభ్యులు బాదావత్ బాలాజీ, ఆళ్ల మధుబాబు, ముప్పా రమేష్, ఆళ్ల శ్రీను,అడప సురేష్, కళ్యాణపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద భారీ ధర్నా

## కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి
## ధర్నా శిబిరాన్ని సందర్శించిన రేగా కాంతారావు, వనమా
## వనమా ఆధ్వర్యంలో డైరెక్టర్ (పా)కు వినతిపత్రం అందించిన నాయకులు





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** ప్రభుత్వ రంగ సంస్థ అయినా సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టిబిజికె ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదురుగా ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మిరియాల రాజిరెడ్డి, కాపు కృష్ణ, ఉపాధ్యక్షులు కూసన వీరభద్రయ్య ల సమక్షంలో ధర్నా నిర్వహించారు. టీబీజీకేఎస్ ముసలివారి పోరాటాలలో భాగంగా హెడ్ ఆఫీస్ వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ క్రమంలో ధర్నా శిబిరాన్ని టిఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరావు సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో మెడికల్ రిఫరల్ విధానాన్ని సులభతరం చేసి కార్మికులకు అనువైన మెడికల్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధ వహించి నూతన బొగ్గ గనులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ పరిరక్షణతో పాటు నూతన బుగ్గల ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.సింగరేణి సంస్థలో నూతన బొగ్గు గనులు ఏర్పాటు చేయకపోవడం వల్ల సంస్థ ఉనికికే ప్రమాదం ఏర్పడుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేస్తున్న నూతన బొగ్గు గనుల వేలంపాటలో యాజమాన్యమే పాల్గొన రాదని డిమాండ్ చేశారు. రామవరం, కొత్తగూడెం, బెల్లంపల్లి, రీజియన్ లోని కార్మికుల కుటుంబాలకు రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. టీబీజీకేఎస్ అధ్యక్ష, కార్యదర్శులకు మిరియాల రాజిరెడ్డి, కాపు కృష్ణ, ఉపాధ్యక్షులు కోసం వీరభద్రయ్య లకు నిమ్మరసం ఇచ్చి దీక్ష శిబిరాన్ని విరమింప చేశారు. అనంతరం నాయకులు వనమా ఆధ్వర్యంలో డైరెక్టర్ (పా)కు వినతిపత్రం అందజేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, బిఆర్ఎస్ నాయకులు మేకల నాగబాబు, మాజీ కౌన్సిలర్ అంబుల వేణు, వేముల ప్రసాద్, కరాటే శ్రీనివాస్, ఎండి మజీద్, బొందుగుల శ్రీధర్, ఎండి హుస్సేన్, సంకు బాబన్న అనుదీప్, తదితరులు పాల్గొన్నారు.

# అతిగా మద్యం త్రాగి వాహనాలు నడిపిన కేసులలో 32 మందికి జరిమానా

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ )-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కోర్టులో 32 మందికి జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు బుధవారం తీర్పుచెప్పారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్.ఐ లు జి. విజయ, తుంగ రాకేష్ ల కథనం ప్రకారం.. వాహనాలు నడుపుతుండగా ముగ్గురిని (3) ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం తాగినట్టు రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ ముందు వారు నేరం ఒప్పుకొనగా, జరిమానా విధించారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్.ఐ. కె. నరేష్ పర్యవేక్షణలో వాహన తనిఖీ చేయుచుండగా ఇరవై తొమ్మిది మంది (29) వ్యక్తులు మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు.వారికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం



తాగినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశ పెట్టగా మెజిస్ట్రేట్ విచారించగా నేరం ఒప్పుకున్నారు.వెంటనే జరిమానాలు విధించగా,ఆ జరిమానాలు వారు చెల్లించారు.

## ఈనెల 6న వైరాలో బాణోత్ మదన్ లాల్ సంతాప సభ



**వైరాసూర్యమేజర్ న్యూస్:-**
వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ సంతాప సభను నిర్వహించనున్నట్లు బిఆర్ ఎస్ నాయకులు తెలిపారు. ఈ నెల 6 శుక్రవారం నాడు వైరా రింగ్ రోడ్డు వద్ద ఈ సంతాప సభను నిర్వహించనున్నారు. అన్ని రాజకీయ పార్టీలను ఈ సంతాప సభకు ఆహ్వానిస్తున్నారు ,బిఆర్ఎస్ శ్రేణులు మదన్ లాల్అభిమానులు ,ప్రతి ఒక్కరు ఈ సంతాప సభలో పాల్గొనాలని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఉదయం 9 గంటలకు సంతాప ప్రారంభం అవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యస్.బి.ఐ.టి.లో కృత్రిమ మేధస్సు పై అవగాహనా సదస్సు







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
కృత్రిమ మేధ ప్రపంచ గతిని మార్చగలదని యన్.ఐ.టి. గోవా ప్రొఫెసర్ డా. ఎ. దామోధర్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక యస్.బి.ఐ.టి కళాశాల ఆవరణలో నిర్వహించిన అవగాహనా సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. దామోధర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఇంటర్నెట్ తరువాత ప్రపంచాన్ని ప్రభావితం చేసిన అంశాలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మరియు మెషీన్ లెర్నింగ్ కీలక భూమిక వహిస్తాయని అభిప్రాయపడ్డారు. కళాశాలలోని తృతీయ సంవత్సర సి.యస్.ఈ., (ఏఐ యమ్ఎల్) విద్యార్థులకు నిర్వహించిన సదస్సులో కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ రోబోటిక్స్ మరియు సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు తయారీలలో కృత్రిమ మేధ తన ఉనికిని చాటుకున్నట్లు అభిప్రాయపడ్డారు.ప్రపంచ స్థాయిలో 2 శాతం శాస్త్రవేత్తలలో ఒకరైన యన్.ఐ.టి. గోవా ప్రొఫెసర్ ఎడ్ల దామోధర్ రెడ్డి తమ కళాశాలను సందర్శించి ఇన్నోవేషన్ మరియు ఇంక్యుబేషన్ సెల్ లో విద్యార్థులు చేపట్టిన ప్రాజెక్టను పరిశీలించి విద్యార్థులను అభినందించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. విద్యార్థులకు కావలసిన సూచనలను మరియు సలహాలను అందించి వారిలోని సృజనాత్మకతను పొగిడారని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు.

ఈ సందర్భంగా డా. ఎ. డామోధర్ రెడ్డిని విద్యార్థుల సమక్షంలో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, డా. యస్. శ్రీనివాసరావు, కళాశాల ఇన్నోవేషన్ మరియు ఇంక్యుబేషన్ సెల్ ఇంచార్జ్ డా. స్ఫూర్తి, అశ్విని, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్ సంపత్‌కు సత్కారం





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
భారత ఆర్మీ జవాన్ కొత్త సంపత్ కు జిల్లా ప్రము ఖులు, మండల వాసుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. బుధవారం ఏదోలాపురం మున్సిపాలిటీ పరిధిలో టిసివి రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో సంపత్ను ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజేమిల్ ఖాన్,పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండల తట్టుపల్లి గ్రామానికి చెందిన సంపత్ గత కొనేండ్లుగా నాయుడుపేట నివాసం ఉంటు న్నారు. కాశ్మీర్లో విధులు నిర్వహిస్తున్న సంపత్ ఇటీవల భారత్ – పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధం, ఆపరేషన్ సింధూరిలో అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించాడు. రెండు రోజుల క్రితం జిల్లాకి వచ్చిన సంపత్ కు మండలంలోని పలువురు ఉద్యోగ సంఘ నాయకులు ఘనంగా సన్మానాలు చేశారు .బుధవారం ఏదులపురం మున్సిపాలిటీ పరిధిలోని టి సి వి రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో సంపత్ ఖమ్మం జిల్లా కలెక్టర్ భుజమైల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ జర్నలిస్టు సంఘం టి డబ్ల్యూ జేఎఫ్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా కలెక్టర్, పోలీస్ కమిషనర్ సంపత్ కు పుష్పగుచ్చాలు అందించి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమము టీడబ్ల్యూజెఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు సయ్యద్ ఖదీర్,కొత్త శ్రీనివాసరెడ్డి, దువా సాగర్, మాధవ్, వెంకటేశ్వర్లు, గోపి, శ్రీనివాస్ పాల్గొన్నారు

## నేరుగా వరి విత్తే విధానం

**–భారత్ వరి పరిశోధన సంస్థ రీసెర్చ్ అసోసియేట్ డైరెక్టర్ కెవి రాజు**



**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ మండలం గుది మల్ల మరియు వెంకటగిరి గ్రామా ల్లో నేరుగా వరి విత్తె విధానం గురించి భారత వరి పరిశోధన సంస్థ నుంచి వచ్చిన రీసెర్చ్ అసోసియేట్ డాక్టర్ కవిరాజు మరియు వ్యవసాయ విస్తరణ అధికారి ఎం ఆదర్శ్ రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేరుగా వరి వీత్తే విధానం అవలంబించడం ద్వారా కూలీల సమస్యను అధిగమించ వచ్చని, నాటు వేసే పని ఉండదని తద్వారా ఖర్చు తగ్గుతుందని, నెలరోజులు పంట ముందుకు వస్తుందని ఎకరానికి సుమారు రూపాయలు ఏడు వేల వరకు ఖర్చు ఆదా అవుతుందని తెలియజేశారు. కావున ఈ వానాకాలంలో వరి వేసే రైతులందరూ నేరుగా వరి ఇత్తే పద్ధతిని అవలంబించాలని కోరారు.

## పుట్టినరోజు సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**





మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లోగాల ఆదరణ సేవ ఫౌండేషన్ లో వేమిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి- ప్రవంతి కుమా ర్తె ఉత్తేజ్ రెడ్డి అక్క రేణుశ్రీ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతి స్థిమితం లేని వారికి పండ్లు, స్వీట్లు పంచి అన్నదాన నిర్వహించారు ఈ సందర భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సిఉత్తేజ్ రెడ్డి, రేణుశ్రీ రెడ్డి లకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకుప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .ఎవరైనా అన్నదానం కార్యక్రమం నిర్వహించాలానుకొనేవారు మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 సంప్రదించగలరు.

## ముత్యాలమ్మ తల్లి పున ప్రతిష్ట , బొడ్డు రాయి పూజా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సత్తుపల్లి మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామంలో ముత్యాలమ్మ తల్లి పున ప్రతిష్ట మరియు బొడ్రాయి పూజా కార్యక్రమంలో బుధవారం నాడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మలకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వెంట ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, తుమ్మల అభిమానులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## భారత సైన్యానికి సంఘీభావంగా మధిరలో తిరంగా ర్యాలీ



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**
ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకుని, మన దేశ త్రిదళ సైనికులకు సంఘీభావంగా బిజెపి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి తెలుగు తల్లి విగ్రహం వరకు జాతీయ జెండాలను చేత బూని తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ ర్యాలీకి విద్యార్థులు, యువత భారీగా తరలివచ్చారు.జయహో ఆపరేషన్ సింధూర్.. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో గత నెల 22న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది టూరిస్టులు మృతి చెందారు. దీంతో మన భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్‌లోని ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసింది. ఆ దాడిలో వందమందికి పైగా టెర్రరిస్టులు హతమయ్యారు. ఆపరేషన్ సింధూర్ సక్సెస్ అయ్యిందని ఆపరేషన్ సింధూరం ఇంతటితో ఆగిపోలేదని ఆపరేషన్ సింధూర్ శీజ్ ఫైర్ నాట్ స్టాఫ్ ఫైర్ అని ఆయన అన్నారు. ఈ ర్యాలీలో నియోజకవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు ప్రముఖ వైద్యులు డా. కొండలరావు మరియు వివిధ హోదాల్లో ఉన్న బిజెపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# గుడిమళ్ళ వాసికి ఇంజనీరింగ్‌లో డాక్టరేట్

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**





జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ 13 వ స్నాతకోత్సవంలో ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలం, గుడిమళ్ళ గ్రామానికి చెందిన చేకూరి సుధాకర్ కు ఇంజనీరింగ్ ఈ సి ఈ విభాగంలో యూనివర్సిటీ వీసీ టీ కె కె రెడ్డి, ఛాన్సలర్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గారి సమక్షంలో డాక్టరేట్ పట్టాను అందించారు. నెట్వర్క్ లైఫ్ టైం ఎన్హెన్స్ మెంట్ టెక్నిక్స్ ఫర్ వైర్ లెస్ సెన్సార్ నెట్వర్క్ అనే అంశం మీద జేఎన్టీయూహెచ్ ఆచార్యులు డాక్టర్ సత్య సావిత్రి గారి పర్యవేక్షణలో పరిశోధన చేసి, పరిశోధన గ్రంధాన్ని సమర్పించారు.చేకూరి సుధాకర్ ప్రాథమిక విద్యాభ్యాసం స్థానిక గుడిమళ్ళ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మరియు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కల్లూరు నందు.6 నుండి 12 వ తరగతి వరకు పాలేరు లోని జవహర్ నవోదయ విద్యాలయంలో జరిగింది . ఇంజనీరింగ్( బీటెక్ ) విద్యాభ్యాసం మదర్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో, ఎంటెక్ అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో పూర్తి చేశాడు. ఈ సందర్భంగా డాక్టర్ చేకూరి సుధాకర్ మాట్లాడుతూ తనకు సహకరించిన ఉపాధ్యాయులకు, జీవిత భాగస్వామి రజియా బేగంకు కృతజ్ఞతలు తెలియజేసారు. తనకు అమ్మ కీ.శే చేకూరి భద్రమ్మ ,డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు మరియు నా సోదరుడైన డాక్టర్ చేకూరి రమేష్ స్ఫూర్తి అని తెలియజేసారు.తన పరిశోధనలు ఇంకా కొనసాగిస్తూ మానవాళికి ఉపయోగకరమైన పరిశోధనలతో ముందుకు వస్తానని తెలియజేసారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

**– ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజా, శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే మట్టా .....**

**– ప్రతి ఇంటిపై కాంగ్రెస్ జెండా ఎగరాలి– ఎమ్మెల్యే మట్ట.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**





బుధవారం సత్తుపల్లి పట్టణం లోని 1, 2,3,4,17 వ వార్డు లో సత్తుపల్లి నియో జకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పలు ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజా, శంకుస్థాపన లు చేసినారు.అనంతం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆ వార్డులో ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద వాడి ఇంటి కళ నెరవేర్చిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రి వర్యులు బట్టి కి,పొంగులేటి కి, తుమ్మల కి ప్రజలు అందరు తరుపున ధన్యవాదములు తెలియజేస్తూ సత్తుపల్లి నియోజకవర్గం లో మొత్తం 3,500 ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపడుతున్నాము అని కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదు అని, సంక్షేమ పథకాలు అని పేద ప్రజలకు అందుతాయి అని తెలిపారు.కాంగ్రెస్ జెండా ప్రతి ఇంటి పై ఎగరాలి అని అందరు కలిసి కట్టుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చెయ్యాలి. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం అని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటాము అని ప్రజలు కష్ట సుఖాల్లో తోడు, నీడగా ఉంటాము అని అన్నారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏ ఏం సి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ కమీషనర్ నరసింహ, హౌసింగ్ ఆఫీసర్ పవన్, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్ర సేవలు ప్రజలకు పూర్తి నమ్మకం కల్పించాలి..

**– అదనపు కలెక్టర్ డా. శ్రీజ, –వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలి**

**–తల్లి, పిల్లల ఆరోగ్య సంరక్షణలో వైద్య సిబ్బంది కృషి అవసరం.**

**–తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్.**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి, ఆరోగ్య కేంద్రాల పట్ల ప్రజల్లో నమ్మకం కలిగించాలని అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. బుధవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఫార్మసీ, ప్రాథమిక పరీక్ష గది, ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్య సేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ, ప్రజలకు అందించనున్న చికిత్సలు, క్యాజువాలిటీ, ఓపీ సేవలు, ల్యాబ్ లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, చిన్నారులకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాల స్టాక్, వివిధ రకాల ఔషధ వివరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. గర్భిణులకు అందించు వైద్య సేవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సూచనలు అందించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అన్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. 30 పడకల ఆసుపత్రిలోని క్యాజువాటీ లో నేరుగా రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అదనపు కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, రోగులతో సేవాభావంతో మెలుగుతూ, మెరుగైన వైద్యసేవలు అందించాలని తెలిపారు. సమయపాలన వైద్యాధికారులు, సిబ్బంది ఖచ్చితంగా పాటించాలన్నారు.



ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా స్టాక్ పూర్తికాక ముందే ఇండెంట్ చేసి మందులను నిల్వ ఉంచుకోవాలన్నారు.సురక్షిత ప్రసవ కేలండర్ ప్రకారం గర్భిణీ స్త్రీలకు సరైన మందులు, సూచనలు ఇవ్వడం, సాధారణ ప్రసవాలపై ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలని, విధిగా మందులను అందించాలని, దగ్గర ఉండి గర్భిణీలు క్రమం తప్పకుండా ఐరన్, విటమిన్ టాబ్లెట్లు వేసుకునే విధంగా చూడాలని తెలిపారు. తల్లి, పిల్లల ఆరోగ్య సంరక్షణ లో వైద్య సిబ్బంది కృషి చాలా అవసరమని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన విధానం మరింత మెరుగ్గా ఉండాలని, మనం ప్రజలకు సేవ చేయడం కోసం ఉన్నామనే ఆలోచనా విధానంతో పని చేయాలని, పేషెంట్లతో మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని, ఆసుపత్రి సిబ్బంది సకాలంలో హాజరు కావాలని అన్నారు. ఆసుపత్రిలో ఉన్న ప్రతి మందుల వివరాలను తెలిసేలాగా బోర్డు పై వివరాలను నమోదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, అధికారులు, తదితరులు ఉన్నారు.

# దుర్గాప్రసాద్ రావును సన్మానించిన ఐఎన్టీయూసీ సభ్యులు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి పట్టణంలోని జె.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆపరేషన్ మేనేజర్ దుర్గాప్రసాద్ రావు బదిలీపై క్వాలిటీ కొత్తగూడెం రీజియన్ ( కార్పొరేట్ ) ఏరియాకు వెళుతున్న సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు రజాక్ ఆదేశాల మేరకు జే.వి.ఆర్ ఓసి ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో తీగల క్రాంతి కుమార్ బ్రాంచ్ సెక్రటరీ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు.తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ మేనేజర్ దుర్గాప్రసాద రావు సుమారు ఎనిమిది సంవత్సరాలు జే.వి.ఆర్ ఓసి లో షిఫ్ట్ ఇన్చార్జిగా , సేఫ్టీ ఆఫీసర్ గా ప్రస్తుతం ఆపరేషన్ మేనేజర్ గా ఉంటూ ఉద్యోగులతో కలిసి సంస్థ అభ్యున్నతికి , ఉత్పత్తి సాధనలో కీలకపాత్ర పోషించారు అని తెలియజేశారు. ఉద్యోగులతో కలిసిమెలిసి , వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ రక్షణతో కూడిన ఉత్పత్తి జే.వి.ఆర్ ఓసి కి నిర్దేశించిన వార్షిక లక్ష్యం ఉత్పత్తి సాధనలో కీలకపాత్ర పోషించారు అని తెలియజేశారు. జే.వి.ఆర్ ఓసి లో షిఫ్ట్ ఇంచార్జి నుండి ఆపరేషన్ మేనేజర్ గా ప్రమోషన్ వచ్చినప్పటికీ ఉద్యోగులతో కలిసి



సింగరేణి సంస్థ అభ్యున్నతికి కృషి చేసేవారు అని తెలియజేశారు. జే.వి.ఆర్ ఓసి ఉద్యోగుల మనసులో తనదైన మార్క్ సాధించుకున్నారు అని తెలియజేశారు. పనుల పట్ల నిబద్ధత , అంకితభావం ఓర్పు , నేర్పు , క్రమశిక్షణ , నిజాయితీ ఆయనలో ఉన్న సద్గుణాలు అని తెలిపారు. భవిష్యత్తు కాలంలో మరింత ఉన్నతమైన పదోన్నతులు అధిరోహించి సంస్థ ప్రగతికి , కార్మిక సంక్షేమానికి చేయూత అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , ఐ వి రెడ్డి , సురేష్ , కమిటీ నాయకులు రఫీ , కిషన్ రావు , తిరుమల రావు , రమేష్ , మున్వర్ ఖాన్ , రాము , లక్ష్మణ్ , మురళి , కట్ట కృష్ణ , లింగమూర్తి , రాజశేఖర్ , శేఖర్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# పలు శుభాకార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి పట్టణం లో మట్టా కుటుంబ వ్యక్తి గత సహాయకుడు విరివాడ అజయ్ పుట్టినరోజు వేడుక లో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసినారు. అనంతరం మసీద్ రోడ్ లో వేములపల్లి బాలకృష్ణ కూతురు వివాహం సందర్భంగా



మంగళ స్నానం వేడుకలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్ నరసింహ, హౌసింగ్ ఆఫీసర్ పవన్, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, కమల్ పాషా,సత్తుపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలకు నిర్విరామంగా అందించిన సేవలకు ప్రత్యేక ధన్యవాదాలు...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-12 మంది ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన ప్రస్థానం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**











**ఖమ్మం (సూర్య బ్యూరో):**
దశాబ్దాల కాలంగా ప్రజలకు నిర్విరామంగా వివిధ దశలలో సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో మే నెలలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పదవి విరమణ పొందిన 12 మంది ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన ప్రస్థానం కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.మే నెలలో ఖమ్మం జిల్లాలో అటవిశాఖలో పనిచేసిన జి. గురువయ్య, వైద్యశాఖలో వివిధ హోదాలో పనిచేసిన యం. మోహన్, జి. ఉమాదేవి, ఎన్. వసంత, వై. సరస్వతి, సిహెచ్. రాజ కొమురమ్మ, పంచాయతీరాజ్ శాఖలో పనిచేసిన టి. నాగేశ్వరరావు, వై.వి. రమణ, వంట సిబ్బందిగా సేవలు అందించిన జి. అప్పమ్మ పశుసంవర్ధక శాఖలో యండి.రఫీ అహ్మద్ ప్రభుత్వ విధులలో పనిచేసి పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల ప్రస్థానం వివరాలను ఆరా తీశారు. ఉద్యోగం రాక ముందు ఏం చేశారు, ఉద్యోగం ఎలా వచ్చింది? ఎక్కడెక్కడ చేశారు, విధి నిర్వహణలో సాధించిన ఘనతలు, మంచి జ్ఞాపకాలు, కుటుంబ నేపథ్యం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి నేడు పదవి విరమణ పొందిన ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియ జేశారు. పదవి విరమణ పొందిన వారు వారి విధుల పట్ల మంచి మార్పు తీసుకుని వచ్చారని, మంచి సేవలను చిత్తశుద్ధితో కృషి చేశారని కలెక్టర్ తెలిపారు. పదవి విరమణ పొందిన ప్రతి ఉద్యోగి గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలు అందించారని, నిర్విరామంగా పని చేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రతి ఉద్యోగికి పదవి విరమణ లభిస్తుందని, ప్రస్తుతం పరిపాలనలో మనకు గట్టి పునాది ఉందంటే, మన పూర్వీకులు చేసిన కష్ట ఫలితమని అన్నారు. ప్రతి నెలా పదవి విరమణ పొందే సిబ్బందికి మన జిల్లాలో ఘనంగా వీడ్కోలు పలకడంతో పాటు వారి అనుభవాలను ముందు తరాల సిబ్బందికి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని అన్నారు.పదవి విరమణ పొందిన వారు వారి యొక్క అనుభవాలను వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు చాలా కష్ట పడేవారని, ఆ రోజులలో ప్రభుత్వ వైద్యం మాత్రమే అందుబాటులో ఉండేదని, అధికంగా కేసులు వచ్చినప్పటికీ విసుగు చెందకుండా మంచి సేవలు అందించే వారని, వారితో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఉద్యోగు లను ప్రోత్సహిస్తూ చేసే పనికి ఎప్పటి కప్పుడు ప్రశంసిస్తూ ఉత్సాహంగా పనిచేసేలా చేశారని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ పదవి విరమణ పొందిన వారిని కుటుంబ సభ్యులతో కలిపి ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అంతకు ముందు కలెక్టర్, ఖమ్మం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పిడి గా 2008 నుండి 2012 జులై వరకు పనిచేసి పదవీ విరమణ పొందిన బి. రమాదేవితో ప్రత్యేకంగా వారి ఉద్యోగ ప్రస్థానం గురించి ప్రశ్నలు, వారి ఉద్యోగ జీవితంలో ఎదుర్కొన్న ఆటుపోట్ల గురించి తెలుసుకొని, వారితో అధికారులు, ఉద్యోగులకు స్ఫూర్తి ని అందించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, కలెక్టరేట్ ఏఓ అరుణ, సీనియర్ అసిస్టెంట్ వెంకన్న, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,-ప్రభుత్వ విద్యా సంస్థలో చదువే పిల్లలకు మనస్సు పెట్టి ప్రేమ పంచాలి.**

**-మంచి ఆరోగ్యం ఉంటేనే విద్యార్థులు చదువు మీద శ్రద్ధ చూపెడుతారు.**

**-ప్రభుత్వ సంక్షేమ, విద్యాశాఖలో పనిచేస్తున్న వంట సిబ్బందికి నైపుణ్య పెరుగుదల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు వంట సిబ్బంది ప్రేమతో నాణ్యమైన పోషకాహారం అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం రఘునాథపాలెం మండలం కోయచెలక క్రాస్ రోడ్ వద్ద ఉన్న గురుకులం (శరద కాలేజ్) లో ఖమ్మం జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ, విద్యాశాఖ పరిధిలో నడిచే నివాస విద్యా సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న వంట సిబ్బందికి నైపుణ్య మెరుగుదల శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. డాక్టర్ బిఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ డా.పి. శ్రీజతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నివాస పాఠశాలల్లో విద్యార్థులకు ఆరోగ్యవంతమైన, రుచికరమైన ఆహారం అందించడంలో వంట సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని, వారి నైపుణ్యాలను మెరుగుపరిచే శిక్షణ ద్వారా విద్యార్థులకు మరింత మేలైన పోషకాహారం అందించడం సాధ్యమవుతుందని తెలిపారు. పిల్లలకు ప్రేమతో అమ్మలాంటి రుచితో భోజనం వడ్డించాలని అన్నారు. వంట సిబ్బంది అందించే ఆహారంతో మంచి ఆరోగ్యంతో విద్యార్థులు చదువు పై దృష్టి పెట్టుతారని వివరించారు. మన సొంతబిడ్డల వలే ప్రభుత్వ విద్య సంస్థలో చదువుకునే పిల్లలకు ఎక్కడ రాజీపడకుండా మీ తోడ్పాటు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. వంట సిబ్బందికి శుభ్రత ప్రమాణాలు, పోషకాహారం ప్రాముఖ్యత, సమయ పాలన, భోజన నిర్వహణ వ్యవస్థలు, ఆధునిక వంట పద్ధతులు, వంటగదిలో సామగ్రి వినియోగం, ప్రభుత్వ అమలు చేసే మెనూ ప్రణాళిక ఆహార నాణ్యతపై నియంత్రణ లాంటి పద్ధతులు పాటిస్తూ వంట సిబ్బంది తాము అందించే భోజన సేవల నాణ్యతను మరింత మెరుగుపరచగలరని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం ఫుడ్ ఇన్స్పెక్షన్ వాహనం ను కలెక్టర్ పరిశీలించి యంత్రాల పని తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కస్తాల సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి ఎన్. విజయ లక్ష్మి, ఫుడ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నాకో ప్లేస్ ఇవ్వండి... నేనూ ఆడతా...!

**- కూసుమంచి మండలం నర్సింహులగూడెంలో పొంగులేటి ఆటవిడుపు**

**- విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడిన మంత్రి**

**- ఆట అనంతరం కాసేపు ఆటగాళ్లతో మాటముచ్చట..**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఏరా పిల్లలు.... వాలీబాల్ ఆడుతున్నట్టునారు.... నాకో ప్లేస్ ఇవ్వండి.... నేనూ ఆడతా అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులతో కాసేపు ఆట ఆడారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా గైగోళ్లపల్లి గ్రామానికి వెళ్ళి... తిరుగు ప్రయాణంలో పాలేరు గ్రామానికి వస్తున్న సమయంలో మార్గంమధ్యలోని నర్సింహులగూడెం గ్రామంలోని మైదానంలో వాలీబాల్ ఆడుతూ కనిపించిన విద్యార్థులను చూసి తన కాన్వాయ్ ను ఆపారు. నేనూ ఆడతా... నాకో ప్లేస్ ఇవ్వండి అంటూ కాసేపు వారితో కలిసి వాలీబాల్ ఆడారు. ఆట అనంతరం వారితో కాసేపు ముచ్చటించారు. ఒక్కొక్క విద్యార్థిని పలకరించి ఏం చదువుతున్నారో అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు కూసుమంచిలో మంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేశామని... నాణ్యమైన విద్యను అందిస్తామని దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే చదువుకోవాలని సూచించారు. డ్రగ్స్ కు యువత బానిస అవ్వొద్దని... విక్రయాలు జరిపే వారి వివరాలు తెలిసినా... డ్రగ్స్ కు బానిసైన వారు ఎవరైనా ఉన్నా తన దృష్టికి తీసుకుని రావాలని వారితో అన్నారు. చదువుతో పాటు ఆట కూడా ముఖ్యమని చెప్పి కొత్త వాలీబాల్... క్రికెట్ కిట్ కొనుక్కోమని వాటికి అయ్యే ఖర్చుకు నగదును టీమ్ సభ్యులకు అందించారు. స్వయంగా మంత్రే వచ్చి వారితో వాలీబాల్ ఆడటంతో అక్కడి విద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది.

# వన సంరక్షణే పర్యావరణ రక్షణ.....

## -నిత్యం వన సేవ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న వన రాజు (రాములన్న)




అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-

నిత్యం వన సేవ చేస్తూ, వన సంరక్షణే పర్యావరణ రక్షణగా పాటుపడ ుతూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న వన రాజుగా పేరుగాంచిన చేదురు పల్లి రాములన్నతో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సంద ర్భంగా సూర్య దినపత్రిక ప్రత్యేక కథనం... ఒక సాధారణ వ్యక్తి ఆరుపదుల వయసులో కూడా నిత్యం వన సేవ చేస్తూ, వనంలో ఉన్న జంతువులకు దాహార్తి తీర్చేందుకు నీటి కుంటలు, మొక్కలకు డ్రిప్ ద్వారా నీరు అందించడం, మొక్కల పెంపకం, అడవిలో కార్చిచ్చు (అడవి మంటలు) పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం, మొక్కల గురించి అవగాహన కల్పి ంచడం ఇతని జీవన శైలి... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన 'వనరాజుగా' పేరుగాంచిన చేదురుపల్లి రాములు.... చిన్ననాటి నుండి అడివి అంటే ఇష్టంతో మొక్కలు నాటడం మొదలుపెట్టి 1996లో వన సంరక్షణ సమితి అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. రిజర్వ్ ఫారెస్ట్ లో 700 హెక్టార్ల అడవిని కాపాడుతూ ఎదురు సాగు మొదలుపెట్టారు. జిల్లాలో 300 వన సంరక్షణ కమిటీలు ఏర్పాటు చేసిన, ప్రస్తుతం ఈ ఒక కమిటీయే పనిచేస్తుంది. చిన్నప్పటినుండి మొక్కల పెంపకం అలవర్చుకున్న మన రాజు మొక్కల గురించి పూర్తి అవగాహనతో అడవుల సందర్శనార్థం విచ్చేసే శ్రీలంక చెందిన ప్రముఖులు, పలు శాఖల అధికారులకు మొక్కలు, అడవి సంరక్షణ గురించి ఎన్నో సలహాలు సూచనలు ఇస్తూ ఉంటాడు. వన రాజు కృషి ఫలితంగా 700 హెక్టార్లు సాగుచేసిన ఎదురు సాగుతో 2017లో ప్రభుత్వానికి 34 లక్షలు, 2025 ప్రస్తుతం 80 లక్షల




ఆదాయం చేకూర్చారు. ప్రభుత్వం చేకూర్చిన ఆదాయంలో 50 శాతం వనసవ రక్షణ సమితికి రావడంతో సభ్యులు ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతున్నాయి. అడవులలో ఆదాయాన్ని పెంచడంతోపాటు రక్షణ కల్పిస్తున్నారు. ఇలా అడవులను రక్షించడంతో వాతావరణం పరిరక్షణ అవుతుంది.మొక్కల పెంపకం, ఔషధ మొక్కల వినియోగం, విత్తనాల సేకరణ చేస్తూ అడవులను పెంపొందిస్తున్నారు. నిత్యం వనంలో గడుపుతు, అటవీ శాఖలో సాధారణ ఉద్యోగి నుండి ఉన్నతస్థాయి ఉద్యోగుల వరకు వనరాజు రాములన్నగా సంబోధిస్తున్నారు, 2002 నుండి 2006 వరకు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రులు వైయస్ రాజశేఖర్ రెడ్డి, నారా చంద్రబాబు నాయుడు, అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్కెంటన్, దివంగనేత మాజీ మంత్రి రామ్ రెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. వన సంరక్షణే పర్యావరణ రక్షణగా పాటుపడుతున్న వనరాజు రాములన్నను ప్రభుత్వం గుర్తించి పురస్కారం అందజేస్తే మరికొందరు ఆయన ఆదర్శంగా తీసుకొని వన సేవ ఆసక్తి చూపుతారని ప్రకృతి ప్రియులు ఆశిస్తున్నారు..

**వన సంరక్షణ సమితి పునరుద్ధించాలి:- వన రాజు రాములన్న**

అడవులను కాపాడుతుంతోపాటు ఆదాయ వనరులను రూపొందించు కుంటూ ప్రభుత్వం, వన సంరక్షణ సమితి సభ్యులు ఆర్థిక అభివృద్ధి సాధించాలంటే వన సంరక్షణ సమితిలను పునరుద్ధించాలని కోరారు.

# రండి కదలి రండి

-జూన్ 8న జరిగే మధిర జెజెసి స్వర్ణోత్సవాలను మీతో జరుపుకోవడానికి మేముఎదురుచూస్తున్నాము!

- ఈ స్వర్ణోత్సవాలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉప-ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరకానున్నారు

- మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకల ఆర్గనైజింగ్ కమిటీ





**మధిర, సూర్యా మేజర్ న్యూస్ :**

మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల 1970 సంవత్సరంలో స్థాపించి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో కళాశాల మొదటి బ్యాచ్ నుండి నేటి వరకు ఉన్న విద్యార్థినీ విద్యార్థులతో జూన్ 8 2025 ఆదివారం ఉదయం 9:00 గంటలకు మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణములో స్వర్ణోత్సవ వేడుకలు జరుపుటకు కళాశాల పూర్వ విద్యార్థుల ఆర్గనైజింగ్ కమిటీ నిర్ణయించినట్లు బుధవారం పాత్రికేయ మిత్రులతో ఏర్పాటుచేసిన సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ....50 అద్భుతమైన సం.ల జ్ఞానం మరియు సేవను స్మరించుకునే ఈ గోల్డెన్ జూబ్లీ వేడుకలకు కళాశాలలో పనిచేసిన ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు మరియు పూర్వ విద్యార్థులైనమిమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు వారు తెలిపారు. మధిర జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించిన ఎందరో విద్యార్థులు అనేక మార్గాలలో అనేక విధాలుగా స్థిరపడి డాక్టర్లుగా, సైంటిస్టులుగా, ఉద్యోగ ులుగా, ఉపాధ్యాయులుగా, వ్యాపారవేత్తలుగా, రాజకీయవేత్తలుగా పేరు ప్రఖ్యాతిని సంపాదించి ఎక్కడెక్కడో స్థిరపడిన ఈ కళాశాల పూర్వ విద్యా ర్థులను ఒకేసారి ఒకే వేదికలో ఒకే చోట ఏకం చేసే ఈ మా ప్రయ త్నానికి మీ అందరి సహాయ సహకారాలు కోరుచూ జూన్ 8వ తారీఖున జరిగే ఈ స్వర్ణోత్సవాలకు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అపూర్వ అవకాశాన్ని కోల్పోకుండా ఈ స్వర్ణోత్సవాల వేడుకలను చరిత్రలో చిరస్థా యిగా నిలిచేటట్లు మాతో సహకరిస్తారని కోరారు. ఈ స్వర్ణోత్సవాల వేదికపై అంకితభావం,మార్గదర్శకత్వం మరియు అచంచల నిబద్ధతకు పూర్వ మరియు ప్రస్తుత మన గౌరవనీయ ప్రిన్సిపాల్లు మరియు లెక్చరర్లను సత్కరించే ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆశిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకల ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.






# దేవస్థాన భూములను కొనుగోలు చేయవద్దు...

## -ఆలయ మేనేజర్ పివి రమణ..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-

మండల కేంద్రంలోని ప్రముఖ వైష్ణవాలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన భూములను ఎవరు కొనుగోలు చేయవద్దని ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ కోరారు. బుధవారం ఆయన ఆలయ ప్రాంగణంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ అన్నపురెడ్డిపల్లి మండలం అన్నదైవం రెవెన్యూ గ్రామంలో సర్వేనెంబర్ 40/ 1/ బి లో కాళ్ళురి సీతారామచంద్రరావు 200 ఎకరాల భూమిని దేవస్థానం కు దానంగా ఇచ్చారు. ఆ భూమి దేవస్థానానికి సంబంధం చినదేనని ప్రస్తుత వారసులందరూ సంతకాలు చేసి ధ్రువీకరించి దేవాలయానికి అప్పగించారు. ఆ భూమిని కొంతమంది సన్న చిన్న కారు రైతులు సాగు చేసుకుంటూ దేవాలయానికి కౌలు చెల్లిస్తున్నారు. ఆ భూమిలో కొంత భాగం సీతారామ కాలువ నిర్మాణానికి కోల్పోతుంది. సంబంధిత భూమిని ప్రస్తుత కాళ్లూరి వారసులు దేవస్థానానికి సంబంధించిన భూమి కాదని తమ సొంత భూమి అని ప్రచారం చేస్తూ కౌలు రైతులతో బేరసారాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చింది. రైతులు ప్రలోభాలకు లొంగి దేవస్థానం భూములను కొనుగోలు చేసి ఇబ్బందులు పడవద్దని కోరారు. ఆ భూములకు సంబంధించిన పత్రాలన్నీ ఆలయ భూములనే ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు, తదితరులు అన్నారు.

# రేషన్ షాపుల ద్వారా మూడు నెలల బియ్యం పంపిణీ

## -జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి రుక్మిణీ దేవి



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-

రేషన్ షాపుల ద్వారా లబ్ధిదారులకు ఈసారి మూడు నెలలకు సంబంధించి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి రుక్మిణీ దేవి తెలిపారు. జిల్లాలో ఆదివారం బియ్యం పంపిణీ మొదలుకాగా, ఆమె పలు రేషన్ షాపు ల్లో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీసీఎస్ఓ మాట్లాడుతూ కార్డుదారులకు అవసరమైన 17287 వేల మెట్రిక్ టన్నుల బియ్యం ను ఎం ఎల్ ఎస్ పాయింట్ నుండి చౌకధరల ధూకాణములకు ధఫల వారీగా తరలించుచున్నారని తెలిపారు. ఈనెలలో 30వ తేదీ వరకు బియ్యం పంపిణీ ఉంటుందని, డీలర్లు సమయ పాలన పాటించాలని సూచించారు. జిల్లాలోని 443 రేషన్ షాపులలో నేటి వరకు 32,488 మంది కార్డుదారులు బియ్యం తీసుకు న్నారని డీసీఎస్ఓ రుక్మిణీ దేవి తెలిపారు.

# ఈనెల 10న గరిమెళ్ళ పాడు హెచ్ఎన్ టిసి నర్సరీ వేలం

## -ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్



భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్)-

సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఏ ) భద్రాచలంకు చెందిన చుంచుపల్లి మండలంలో ప్రశాంత్ నగర్ గ్రామపంచాయ తీలోని గరిమెళ్ళ పాడు హెచ్ ఎన్ టిసి నర్సరీ వేలం వేయుటకు నిర్ధారించడమైనదని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని వెదురు బొంగులు (సుమారు 98 పొదలు), పాత ఇనుప తుక్కు సుమారు 500 కేజీల ను వేలం వేయనున్నట్లు తెలిపారు.కావున ఉత్సాహవంతులు ఎవరైనా ధారావతు సొమ్ము రూ 3000 లు చెల్లించి ఈనెల 10వ తేదీన ఉదయం 10:30 గంటలకు హెచ్ ఎన్ టిసి నర్సరీ గరిమెళ్ళపాడు లో వేలం పాటలో పాల్గొనవలెనని ఆయన కోరారు. వేలం రద్దు చేయుటకు లేదా తిరిగి ప్రారంభం చేయుట పూర్తి అధికారం ప్రాజెక్ట్ అధికారి ఐటీడీఏ భద్రాచలం కలదని ఆయన తెలిపారు.

# గ్రామాలలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు పూర్తి......



**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**-9 కోట్ల 63 లక్షల రూపాయలతో చేగొమ్మ గ్రామంలో అభివృద్ధి పనులు,-కూసుమంచిలో జూనియర్ కళాశాల నిర్మాణ స్థల పరిశీలన -కూసుమంచి మండలంలో పర్యటించి సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులు పంపిణీ, పలు రోడ్డు నిర్మాణ పనులకు, పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి**

**ఖమ్మం బ్యూరో/కూసుమంచి, నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ జూన్ -4:**





గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.బుధవారం మంత్రి కూసుమంచి మండలంలో పర్యటించి సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కుల పంపిణీ, పలు రోడ్డు నిర్మాణ పనులకు, పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు.కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో నేలకొండపల్లి, కూసుమంచి మండలానికి చెందిన 348 మంది లబ్ధిదారులకు దాదాపు కోటి 6 లక్షల రూపాయల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.గట్టుసింగారం గ్రామంలో 23 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, చేగొమ్మ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 13 లక్షల 50 వేలతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణానికి, గైగొల్లపల్లి గ్రామంలో గైగొల్లపల్లి నుండి బచ్చోడు వరకు 4 కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, పాలేరు గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన చేసిన అనంతరం, జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో 13 లక్షల 50 వేల రూపాయలతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణానికి, నాయకన్ గూడెం గ్రామంలో 90 లక్షల అంచనా వ్యయంతో సూర్యాపేట - అశ్వారావుపేట రోడ్డు మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఒకటిన్నర సంవత్సర కాలంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట చిత్తశుద్ధితో అమలు చేస్తుందని అన్నారు. చేగొమ్మ గ్రామానికి మొత్తం ఇప్పటి వరకు 9 కోట్ల 63 లక్షల అభివృద్ధి పనులను మంజూరు చేసామని అన్నారు.

చేగొమ్మ నుంచి కొండాపురం వరకు 4 కోట్ల 40 లక్షల రూపాయలతో, చేగొమ్మ నుంచి చిలక గూడెం వరకు 2 కోట్ల 70 లక్షల రూపాయలతో బీటి రోడ్డు నిర్మాణ పనులు, జీళ్ల చెరువు నుంచి చేగొమ్మ వరకు 40 లక్షలతో రోడ్డు మరమ్మత్తు పనులు, చేగొమ్మ నుంచి ముత్యాల గూడ వరకు కోటి 43 లక్షలతో రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు.చేగోమ్మ గ్రామంలోని ఎంపీపీఎస్ లో అదనపు తరగతి గది నిర్మాణ పనులకు 13 లక్షల 50 వేలతో, 20 లక్షలతో పంచాయతీ భవనం, 12 లక్షలతో అంగన్ వాడి కేంద్రం, 20 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు మంజూరు చేశామని అన్నారు.చేగొమ్మ గ్రామంలో మొదటి విడతగా 30 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు వస్తుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అనర్హులకు ఎవరికైనా ఇండ్లు పొరపాటున మంజూరు చేస్తే వెంటనే రద్దు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. గత పాలకులు అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, ప్రతి నెలా గత పాలకులు చేసిన అప్పులకు 6 వేల 500 కోట్ల రూపాయల కిస్తీ చెల్లిస్తూ, ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామి అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రేషన్ కార్డులో కొత్త సభ్యుల చేరిక, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏడాది కాలంలోనే దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల నుంచి 12 వేల రూపాయలకు పెంచామని అన్నారు.పాలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గది నిర్మాణానికి శంకుస్థాపన చేసిన తర్వాత మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల వేరు వేరుగా ఏర్పాటు చేసే దిశగా భూమి గుర్తించాలని, హైస్కూల్, ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరు కొరకు ప్రతిపాదనలు సమర్పించాలని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ఫాలో అప్ చేసి ప్రభుత్వం నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.అంతకుముందు కూసుమంచి మండల కేంద్రంలో పాత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శిధిల భవనం స్థానంలో జూనియర్ కాలేజీ ఏర్పాటుకు ఎంపిక చేసిన స్థలాన్ని మంత్రి పరిశీలించి పలు సూచనలు అందించారు. పాత జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఉపయోగ పడే చెక్క ఉంటే పక్కకు పెట్టి ఉపయోగంలోకి తీసుకొని రావాలని అన్నారు. చెట్లను తొలగించకుండా జూనియర్ కళాశాల నిర్మాణ పనులు పకడ్బందీగా ప్లాన్ చేయాలని, పిల్లలకు ఓపెన్ గ్రౌండ్ పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఎంపీపీఎస్ స్కూల్ హెడ్ మాస్టర్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.





## రేషన్ షాపుల్లో స్టాక్ ప్రదర్శించాలి..

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**-రేషన్ షాపు ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):** రేషన్ షాపుల్లో స్టాక్ నిల్వలు ప్రదర్శించాలని, కార్డుదారులకు సమయానికి సన్న బియ్యం అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్, స్థానిక జూబ్లీపురా లోని రేషన్ షాపును ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ షాపులో నిల్వ, ఈ-పాస్ మిషన్, తూకం మిషన్లను తనిఖీ చేశారు. తూకంలో తేడాలు రావద్దని తెలిపారు. స్టాకు వివరాలు ప్రదర్శించాలని, నిర్ణీత సమయంలో షాపు తెరచివుంచాలని, రేషన్ పంపిణీ లో కార్డుదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. అదనపు కలెక్టర్ వెంట పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, అధికారులు తదితరులు ఉన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షిస్తేనే మానవ మనుగడ సాధ్యం

**-కాంగ్రెస్ యువ నాయకులు బిపి నాయక్**




**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** పర్యావరణాన్ని పరిరక్షిస్తేనే మానవ మనుగడ సాధ్యమవుతుందని కాంగ్రెస్ యువ నాయకులు బిపి నాయక్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని స్థానిక పంచాయతీ కార్యాలయంలో క్రై (చైల్డ్ రైట్స్ అండ్ యు) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణం పరిరక్షణ, పచ్చదనం పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిపి నాయక్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనంకై విద్యార్థులకు ప్రజలకు అవగాహన కనిపిస్తూ వారిలో చైతన్యం కలిగిస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రై స్వచ్ఛంద సంస్థను అభినందించారు. బోనకల్ గ్రామంలో పర్యావరణ పరిరక్షణకు ఇంటింటికి మొక్కలు నాటే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని స్థానిక పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరికి వినతి పత్రం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు గ్రామ ప్రజలకు అందే విధంగా కృషి చేయడంతో పాటు గ్రామంలో పచ్చదనం - పరిశుభ్రత పై ప్రజల అవగాహన కల్పించి పర్యావరణ పరిరక్షణకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రై స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు రాణి, విద్యార్థులు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మేక ఝాన్సీకి శాలువాలతో ఘన సన్మానం



**కల్లూరు సూర్య రూరల్ న్యూస్ 4** మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన స్వర్గీయ మేక లక్ష్మణ్ భారతీ ల దంపతులకు జన్మించిన చిరంజీవి మేక ఝాన్సీ సిస్టర్ అయిన సందర్భంగా తాళ్లూరు వెంకటాపురం గ్రామంలో గల ఏసుక్రీస్తు దివ్య కారుణ్య మందిరం లో వినుకొండ రాంబాబు శ్రీజా ల ఆధ్వర్యంలో పెద్ద కోరుకొండి విచారణ గురువులు జ్యోతి బాబు వివిధ విచారణ గురువుల సమక్షంలో ప్రార్థన మేల తాళాలతో సిస్టర్ ఝాన్సీ కి బుధవారం ఆర్.సి.యం చర్చిలో అంగరంగ వైభవంగా శాలువాలతో గ్రామస్తులు గ్రామంలో గల వివిధ పార్టీల రాజకీయ నాయకులు ఝాన్సీ కి సన్మానం చేశారు అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ నేను చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన కూడా ఆ స్థానంలో మా పెద్దమ్మ పెద్ద నాన్నలు అన్ని వారు చూసుకుంటూ నన్ను ఈ స్థాయిలో తీసుకొచ్చినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అంతే కాకుండా ముఖ్యంగా శ్రీనివాస్ మణి దంపతుల చిన్నప్పటి నుండి వారి చేతుల్లో పెరిగానని మా అక్కా బావగారు పైనాన్స్ పరంగా ఆదుకున్నారని నన్ను ఆదుకొని నన్ను ఈ స్థానంలో ఉంచిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఫాదర్స్ సిస్టర్స్ కన్యస్త్రీలు సంగస్తులు వివిధ రకాల పార్టీల నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డివై ఎఫ్ఐ యువ చైతన్య యాత్రను జయప్రదం చేయండి

**-యువతకు సిపిఎం శ్రేణుల కు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్**

**- సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు పిలుపు:-**

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**

సిపిఎం వైరా మండల కమిటీ సమావేశం మండల కమిటీ సభ్యులు కిలారి శ్రీనివాసరావు అధ్యక్షతన వైరా సిపిఎం కార్యాలయం బోడెపుడి భవనం నందు జరిగింది. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మే 30వ తేదీన యువ చైతన్య సైకిల్ యాత్ర ప్రారంభమైందని యాత్ర ఈనెల 8వ తేదీ ఉదయం 8 గంటలకు వైరా మండలం లో అష్ణగుర్తి గ్రామంలో ప్రారంభమై గొల్లనపాడు , గొల్లపూడి రెబ్బవరం జింకలగుడిశా తాడిపూడి వరకు కొనసాగుతుందని అన్నారు. అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు సైకిల్ యాత్ర వైరా టౌన్ చేరుకుంటదని అన్నారు. వైరా మండలంలో జరిగే యువ చైతన్య సైకిల్ యాత్రకు యువతీ యువకులు పాల్గొని అపూర్వ స్వాగతం పలికి జయప్రదం చేయాలని వారు యువతకు సిపిఎం శ్రేణుల కు పిలుపునిచ్చారు. యువత గంజాయి డ్రగ్స్ మాదకద్రవ్యాల మత్తువలన యువత శక్తి సామర్థ్యాలు కోల్పోతారని అన్నారు. గంజాయి డ్రగ్స్ మత్తులు ఎన్నో హత్యలు అత్యాచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి డ్రగ్స్ మార్గదర్శ్యాల నిర్మూలనలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందని అన్నారు. వాటిని నిర్మూలించడానికి యువత ముందుకు రావాలని వారు యువతకు పిలుపునిచ్చారు. యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక చెడు వ్యసనాలకు బానిసలవు తున్నారని అన్నారు. మేము అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలను తీసివేస్తుందని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉద్యోగ అవకాశాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలుకు పూనుకోవట్లేదని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, మాగంటి తిరుమలరావు, మండల కమిటీ సభ్యులు బాణాల వెంకట్రావమ్మ, మేడ శరా బంది తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో నిధులు మంజూరు చేయాలి

**- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు**

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

సీతారామ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిధులు మంజూరు చేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని రావినూతల గ్రామంలో మధిర డివిజన్ రైతు సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తన తయారీ బహుళ జాతి సంస్థ చేతుల్లోకి వెళ్లిందని దీనివల్ల రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ అదానీకి కట్టబెడుతున్నాడని విమర్శించారు. అధికారం కోసం పాలకులు రైతులను ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు వల్లే రైతులకు లాభం జరుగుతుందన్నారు. భారత్ -పాక్ మధ్య యుద్ధం ట్రంప్ ఆదేశాలకు లొంగి యుద్ధాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిలిపి వేసిందని ఘాటుగా విమర్శించారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా సీతారామ ప్రాజెక్టు ఎందుకు పూర్తి చేయడం లేదో ప్రజలకు రైతులకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ ప్రాజెక్టు వల్ల జిల్లా



వ్యవసాయంగా అభివృద్ధి చెందని పేర్కొన్నారు. భవిష్యత్తులో రైతులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, జిల్లా రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, మధిర డివిజన్ రైతు సంఘం నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, రామ నరసయ్య, సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసు కోవాలి

**-తహశీల్దార్. ఉషా శారద.**

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రైతు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తాహశీల్దార్ మన్నె ఉషా శారద తెలిపారు.బుధవారం మండల పరిధిలోని జమలాపురం రైతు వేదికలో రైతు సదస్సు తాసిల్దార్ మన్నె.ఉషా శారద ఆర్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వెంకటాపురం గ్రామపంచాయతీ కార్యాల యంలో రెవెన్యూ సదస్సులను(గ్రామ సభలు) ఆర్ ఐ రవికుమార్,యు డి సి ఆధ్వర్యంలో నిర్వహించారు. జమలాపురం ఈ రెవెన్యూ సదస్సులో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ఎర్రుపాలెం సొసైటీ అధ్యక్షులు మూల్పురి శ్రీనివాసరావు పాల్గొన్నారు.రైతులు తమ భూములకు సంబంధించిన ఫిర్యాదులను అందజేశారు.తాసిల్దార్ ఉషా శారద మాట్లాడుతూ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూభారత చట్టం తీసుకు వచ్చిందని తెలిపారు. గతంలో ధరణి చట్టంలో పరిష్కారం కానీ భూ సమస్యలకు భూభారత చట్టంలో పరిష్కరించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది అన్నారు. సర్వే నెంబర్ తప్పులు భూమి ఎత్తుతగ్గులు రికార్డులలో తప్పుల నమోదు వంటి పలు సమస్యలను రైతులు చట్టంలో పరిష్కరించుకునేందుకు వీలు కలుగుతుందని అన్నారు. రైతుల దగ్గర దరఖాస్తులు స్వీకరించి వారికి రసీదు అందిస్తున్నట్లు తెలిపారు. మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సమస్యలు పరిష్కరించేందుకు తీసుకు వచ్చిందని గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి వల్ల రైతులందరికీ సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. భూభారతి చట్టంలో రైతుల అన్ని సమస్యలు పరిష్కరించేందుకు అవకాశం కల్పించాలని తెలిపారు. జమలాపురం రైతు సదస్సులో 39 దరఖాస్తులు, వెంకటాపురం రైతు సదస్సులు 64 దరఖాస్తులు అందాయని అధికారులు తెలిపారు. జమలాపురం రైతు సదస్సు వద్ద జమలాపురం పల్లె దవాఖాన వైద్యులు కుమారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం సొసైటీ మాజీ అధ్యక్షులు మూల్పూరి శ్రీనివాసరావు, బొగ్గుల గోవర్ధన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,రైతులు పాల్గొన్నారు.

# నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం.....

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, -8 కోట్ల రూపాయలతో దారేడు గ్రామానికి బీటీ రోడ్లు మంజూరు**

**-పేదలకు దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం సరఫరా**

**-ఖమ్మం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలాల్లో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి వర్యులు పొంగులేటి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

పేదలకు అందించే ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నిరంతర ప్రక్రియగా కొనసాగు తుందని, ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.బుధవారం మంత్రివర్యులు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60వ డివిజన్ రామన్నపేటలో మునిసిపల్ సాధారణ నిధులు కోటి రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, ఖమ్మం రూరల్ మండలంలో పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దారేడు నుంచి కోటపాడు వరకు 4 కోట్ల 90 లక్షల రూపాయలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, దారేడు నుంచి కోయచిలకకు 3 కోట్ల 74 లక్షలతో బీటి రోడ్డు మంజూరు చేశామని అన్నారు. దారెడు గ్రామానికి మొత్తం 8 కోట్ల రూపాయలతో రెండు రోడ్లను ఇందిరమ్మ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు.మద్దివారి గూడెం నుండి పోలిశెట్టి గూడెం వరకు 3 కోట్ల 30 లక్షలతో నిర్మించనున్న 2 కిలో మీటర్ల బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, వారం రోజులలో పనులు ప్రారంభం అవుతాయని, నాణ్యతతో కూడిన పనులు సకాలంలో పూర్తి చేయాలని మంత్రి అన్నారు. తీర్థాల నుండి మద్దివారిగూడెం వరకు 4 కోట్ల 29 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సమాంతరంగా అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి నెలా గత పాలకులు చేసిన అప్పులకు 6 వేల 500 కోట్ల రూపాయల కిస్తీ చెల్లిస్తూ, గత పాలకులు అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామి అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రేషన్ కార్డులలో కొత్త సభ్యుల చేరిక, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏడాది కాలంలోనే దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందిం





చామని అన్నారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల నుంచి 12 వేల రూపాయలకు పెంచామని అన్నారు. 22 వేల 500 కోట్ల రూపాయలను ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కల కోసం ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని అన్నారు. ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉంటుందని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసా గుతుందని, 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ముని స్పల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్డీఓ నరసింహారావు, ఖమ్మం రూరల్ తహసిల్దార్ రాంప్రసాద్, ప్రజాప్రతినిధులు, డివిజనల్ పంచాయతీ అధి కారి రాంబాబు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.